క్లుప్తంగా

‘ఆర్యవైశ్యులకు నిస్వార్థంగా సేవలందిస్తా’


సదానంద్ కుమార్

ఏలూరు (అర్ఆర్ పేట): ప్రముఖ పుణ్య క్షేత్రం ద్వారకాతిరుమలలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మండపం ట్రస్ట్ సంయుక్త కార్యదర్శిగా నగరానికి చెందిన ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మోటమర్రి సదానంద కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్ బొండాడ రామ మోహనరావు (రాంపండు) సదానంద్‌కుమార్‌కు నియామకపత్రం అందజేశారు. వచ్చే ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2026వ సంవత్సరం ఫిబ్రవరి 11 వరకు సదానంద్ ఈ పదవిలో కొనసాగుతారని రాంపండు పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు నిస్వార్థంగా సేవలందించే అవకాశం ఈ ట్రస్ట్ ద్వారా తనకు లభించడం పూర్వజన్మ శుకృతంగా భావిస్తున్నానని, భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామినై ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తానని సదానంద్ తెలిపారు.

ఇడా వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌కు డాక్టరేట్


చంద్రశేఖర్

ఏలూరు టౌన్ : ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ డి.చంద్రశేఖర్ రాయలసీమ యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మేనేజ్‌మెంట్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ చేశారు. డాక్టర్ వైఎస్సార్ కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం కామర్స్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. దీంతో ఆయనకు డాక్టర్ ఆఫ్ పిలాసఫీ డిగ్రీని యూనివర్శిటీ అందజేసింది. స్వయం సహాయక సంఘాలు, మహిళా సాధికారత అంశాలపై కృష్ణా జిల్లాలో ప్రభుత్వం చేపడుతోన్న పథకాలు, వాటి ఫలితాలపై చంద్రశేఖర్ అధ్యయనం చేశారు. చంద్రశేఖర్ డాక్టరేట్ అందుకోవడం పట్ల ఇడా అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

నిత్యావసరాల అందజేత


ఆర్థిక సహాయం అందిస్తున్న చేయూత బృందం

పెదవేగి : పెదవేగికి చెందిన కందుల శివయ్య మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆయన భార్య శివరాటాలుకు చేయూత సంస్థ ద్వారా రూ.10 వేలు సహాయం, బియ్యం, నిత్యావసర సరుకులను టీం సభ్యులు శుక్రవారం అందజేశారు. ఇప్పటి వరకు చేయూత సంస్థ ద్వారా 97 నెలలుగా 97 కుటుంబాలకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అందించినట్టు చేయూత సంస్థ సభ్యులు తెలిపారు.

సోమవరప్పాడులో బ్రహ్మోత్సవాలు

దెందులూరు: సోమవరప్పాడులోని జనార్ధన స్వామి, శ్రీదేవి,భూదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల నిర్వాహకులు చలసాని శ్రీధర్ దంపతులు, సోమవరప్పాడు గ్రామ నాయకులు మాగంటి వీరేంద్రప్రసాద్ (బబ్బు) దంపతులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

పొరుగువారి తప్పులను క్షమించండి


గ్జేవియర్ స్కూల్ ప్రాంగణంలో ప్రార్థన చేస్తున్న బిషప్ ఎలీషారాజు



శిలువతో నగరంలో ఊరేగింపు నిర్వహిస్తున్న ఆర్‌సీఎం సంఘ కాపరి, ర్యాలీలో ఏసుప్రభు శిలువ మోసే ఘట్టం

ఏలూరు (అర్ఆర్‌పేట): ప్రతిఒక్కరూ పొరుగువారి తప్పులను క్షమించడం ద్వారా ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని ఏసు ప్రభువు సూచించిన మార్గంలో నడవాలని ఆర్‌సీఎం సంఘ కాపరి తోట ఎడ్వర్డ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా నగరంలో క్రీస్తు శిలువ శ్రమల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్వర్డ్ మాట్లాడుతూ లోకరక్షణ కోసం క్రీస్తు సిలువ ఎక్కారన్నారు. ఆయన శరీరం నుంచి వెలువడిన ప్రతిరక్తపు చుక్కా లోకంలోని పాపుల పరివర్తనకు పాటుపడిందని తెలిపారు. సిలువ వేసిన మూడు రోజుల్లో పునరుత్థానుడై ఏసు లోకరక్షణకు వచ్చాడన్నారు. ఈ పవిత్రమైన రోజున దేవదూత కాంతి ప్రజల హృదయాలను నడిపిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా సిలువతో నగరం వీధుల్లో సంచారం చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సీహెచ్ ప్రణయ్, ఎస్ కల్యాణ్, ఎ.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, ఎం బెంజిమెన్, పి.ఆదాము, ఎం ప్రసాదు, విశ్వాసులు పాల్గొన్నారు. గ్జేవియర్ స్కూల్ ప్రాంగణంలో, లూథరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విశ్వాసులు ఏలూరు నగరంలో ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో ఏసుప్రభు శిలువ మోసే ఘట్టం ఆకట్టుకుంది. లూథరన్ చర్చిలో ప్రార్థనల్లో జిల్లా ఏఎస్పీ స్వరూప రాణి, ఆమె కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ఏలూరులో ప్రార్థన చేస్తున్న విశ్వాసులు, లూథరన్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జిల్లా ఏఎస్పీ స్వరూప రాణి, కుటుంబ సభ్యులు

జాలిపూడిలో అందరూ లబ్ధిదారులే

- ఒక్కొక్కరికి రెండు లేదా మూడు పథకాలు
- వారి ఖాతాల్లో రూ.64.66 కోట్లు జమ



ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామస్తురాలు కాకర్ల వెంకాయమ్మ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 అందుకుంది. ఆమెకు 60 ఏళ్ల నిండడంతో ఇప్పుడు నెలకు రూ.3 వేలు చొప్పున పింఛన్ అందుకుంటోంది. వెంకాయమ్మ కోడలు శ్యామలకు సుమారు రూ.6 లక్షల విలువ గల జగనన్న ఇంటి స్థలం మంజూరైంది. ఇంటర్మీడియట్ చదువుకుంటున్న కొడుకు నరేంద్ర కుమార్‌కు జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా రూ.15 వేలు అందుకున్నారు. ఇలా ఈ గ్రామంలో ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు సంక్షేమ పథకాల లబ్ధిదారులే. ఈ గ్రామ జనాభా మొత్తం 3,818. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని చెప్పడానికి ఈ ఊరే నిదర్శనం. ఈ గ్రామ ప్రజలు వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో రూ.64,66,04,512 అందుకున్నారు. ఉన్నత వర్గానికి చెందిన 14 కుటుంబాలు సైతం ఈబీసీ నేస్తం పథకం ద్వారా లబ్ధి పొందడం విశేషం. సంక్షేమ పథకాలు నేరుగా నగదు (డీబీటీ) రూపంలో రూ.21,33,29,583, ఇంటి స్థలం, వైద్య సేవలు తదితర వస్తు రూపంలో (నాన్ డీబీటీ) రూ.34,32,74,929 లబ్ధి ప్రజలు పొందారు.

అభివృద్ధి ఇలా..

జగనన్న ప్రభుత్వం గ్రామంలో కోట్ల రూపాయాలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేసింది. ఓవర్ హెడ్ ట్యాంక్, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ క్లినిక్ భవనాలు నిర్మించారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ఏర్పాటు చేశారు. రూఅర్బన్ నిధులతో సీసీ రోడ్లు, పక్కా డ్రెయినేజీ నిర్మించారు.

101 మంది జగనన్న విద్యా కానుక, వసతిదీవెన, 342 మంది ఇళ్ల స్థలాలు, 1,228 మంది ఆరోగ్యశ్రీ సేవలు పొందారు.


గ్రామంలో కట్టిన సచివాలయం


జాలిపూడిలో నిర్మించిన సీసీ రోడ్డు


ప్రధానరోడ్డు వద్ద నిర్వహిస్తున్న డ్రెయినేజీ పనులు


జాలిపూడిలో పేదలకు ఇంటి స్థల పట్టా అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి (ఫైల్)

పథకం	లబ్ధిదారులు	ఖాతాల్లో జమైన నగదు
వైఎస్సార్ పెన్షన్ కానుక	758	7,64,21,250
అమ్మఒడి	501	2,27,93,823
వైఎస్సార్ రైతు భరోసా	329	1,37,96,850
వైఎస్సార్ కాపునేస్తం	36	1,41,0000
వైఎస్సార్ చేయూత	387	1,59,93,750
వైఎస్సార్ వాహనమిత్ర	61	19,40,000
జగనన్న తోడు	47	24,76,327
ఈబీసీ నేస్తం	14	4,0,5000
సున్నావడ్డీ పంట రుణాలు	93	1,34,067

మళ్లీ జగనే ముఖ్యమంత్రి



సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై అందరూ సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వం అర్హత గల నాలాంటి పేదలు అందరికీ సంక్షేమ పథకాలను అందించింది. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయి. రోడ్లు వేశారు. తాగునీరు వస్తోంది. ఇంటికే వచ్చి పింఛన్ ఇస్తున్నారు. అందుకే జనం మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటున్నారు. అందరూ ఆయనకే ఓటు వేస్తాం అంటున్నారు.

– ఎస్ కుమారి, గ్రామస్తురాలు

పథకాలతో ఆనందం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయి. నా కుటుంబమే ఇందుకు నిదర్శనం. మా అమ్మకు చేయూత వచ్చింది. నాకు స్థలం వచ్చింది. మా అబ్బాయికి జగనన్న విద్యా దీవెన ఇచ్చారు. నాలాంటి వందలాది కుటుంబాలు సంక్షేమ పథకాలు అందుకుని సంతోషంగా జీవిస్తున్నాయి. మా గ్రామంలో మౌలిక వసతులు, స్కూల్ అభివృద్ధి చెందాయి.

– కాకర్ల తంబి, జాలిపూడి

ఏఎంసీ వైస్ చైర్మన్ రామకృష్ణ సస్పెన్షన్

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ ఏలూరు నియోజకవర్గ నాయకుడు, ఏలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచన రామకృష్ణను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరులో జనసేన, టీడీపీలను సపోర్ట్‌చేస్తూ వైఎస్సార్‌సీపీని కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతూ, వైఎస్సార్ సీపీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న రామకృష్ణపై పార్టీ అధిష్టానం సీరియస్ అయ్యింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినైనా ఉపేక్షించేదిలేదని నాని పేర్కొన్నారు.

ఉత్సాహంగా వాలీబాల్ పోటీలు

ఏలూరు రూరల్ : ఏలూరు రూరల్ మండలం గుడివాకలంకలో ఈనెల 27న ప్రారంభమైన శ్రీకోదండరామ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఏటా నిర్వహించే ఈ పోటీలు ఈనెల 30వ తేదీన ముగుస్తాయి. కొల్లేరు గ్రామాల జట్లు మాత్రమే పాల్గొంటాయి. శుక్రవారం సాయంత్రం స్థానిక బీసీ కాలనీలోని వాలీబాల్ కోర్టులో దేవీచింతపాడు, శివరావుపాడు జట్లు తలపడ్డాయి. ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో సాగిన ఈ మ్యాచ్‌ను అభిమానులు ఆసక్తిగా తిలకించారు. శనివారం నిర్వహించే ఫైనల్‌లో గెలుపొందిన జట్టుకు రూ.35 వేలు బహుమతితో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.25 వేలు, తృతీయ స్థానానికి రూ.15 వేలు, నాల్గో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థులు విద్యతో పాటు మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలని సమగ్రశిక్ష అదనపు పథక సంచాలకులు బి.సోమశేఖరరావు పేర్కొన్నారు. స్థానిక రామచంద్రరావుపేటలోని శ్రీ శర్వాణి స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గౌరవ అతిథిగా గోపన్నపాలెం వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ నతానియేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల డైరెక్టర్ కె.మదన్ మోహన్‌రాజు, హెచ్‌ఎం సీహెచ్ సత్య శారద, శ్రీ శర్వాణి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్ ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శలు

దెందులూరు: దెందులూరులో అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు కట్టా వెంకటేశ్వరరావును శుక్రవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు పరామర్శించారు. అనంతరం కండ్రిక నర్సింహపురంలో చిలకా గురవయ్య కుమారుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సరిపల్లి కుటుంబరావును పరామర్శించారు. రామారావుగూడెంలో ఇటీవల మృతి చెందిన కాలి మురళీ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, ముప్పవరం సర్పంచ్ మెండెం సంతోష్‌కుమార్, రామారావుగూడెం సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, పార్టీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, పార్టీ నాయకుడు పర్వతనేని నరేంద్ర, బాబ్జి, దెందులూరు సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.


ఎమ్మెల్యే నానికి పుష్పగుచ్ఛం అందించిన బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బంకురు వెంకటేశ్వరరావు

బీసీలంతా సీఎం జగన్ వెంటే

ఏలూరు టౌన్: రాష్ట్రంలోని బీసీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వెంటే ఉన్నారని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. ఏలూరు శ్రీరాంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఇటీవల వైఎస్సార్‌సీపీ ఏలూరు నగర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బంకురు వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 175 స్థానాలనూ కైవసం చేసుకునేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రతి పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అని అన్నారు. సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే నాని కోరారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి, నాయకులు దారపు తేజ, తదితరులున్నారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డు

ఉంగుటూరు: చేబ్రోలు లయన్స్ క్లబ్‌కు 2022–23 సంవత్సరానికి జిల్లా ఎక్సలెన్స్ అవార్డు వరించింది. క్లబ్ 2022–23 సంవత్సరానికి అధ్యక్షులుగా వ్యవహరించిన సీతాల సత్యనారాయణ మాట్లాడుతూ గతేడాది చేబ్రోలు లయన్స్ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు, రూ. 60 లక్షల వ్యయంతో క్లబ్ ఆడిటోరియం అభివృద్ధి తదితర కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించారని చెప్పారు. గురువారం ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ జాక్సన్, గట్టిం మాణిక్యాలరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బెస్ట్ జోన్ చైర్‌పర్సన్‌గా వంకా ప్రతాప్ అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి అడపా శోభారాణి, జోన్ చైర్‌పర్సన్ వంకా ప్రతాప్, జిల్లా చైర్‌పర్సన్ గుణ్ణం బుల్లబ్బాయి పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	17
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	22

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	20
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	27
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	18
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	31
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	24
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	22
ఏలూరు –తిరుపతి	16.00	4830	36

పేదల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

ఉంగుటూరు: పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ అన్ని వర్గాలకు మేలు చేస్తున్న జగన్‌ను మరో సారి సీఎం చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు అన్నారు. మండలంలోని బొమ్మిడిలో శుక్రవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వాసుబాబు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేశారన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీని గెలిపించి, జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. బొమ్మిడిలో నిర్వహించిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మరడా మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కోరిపల్లి జయలక్ష్మి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

పెదపాడు: పేదలకు మేలు జరగాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలని పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి అన్నారు. పెదపాడు మండలం రాజుపేటలో నేను సిద్ధం.. మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ తొందురు క్రాంతికుమార్, గ్రామంలోని పలువురు నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	24	అరటి కాయ (1)	07–10
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	48
వంకాయలు (కాంతులు)	26	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	34	ములక్కాడలు	05,07,10
బెండకాయలు	24	కంద	72
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	36
కాకర కాయలు	30–34	కీరా దోస	34
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	96
బీరకాయలు (పందిరి)	40	అల్లం	160
క్యాబేజీ	24	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	36–40	పాలకూర	10
దొండకాయలు	22	చుక్కకూర	10
బంగాళదుంపలు	28	తోటకూర	10
ఉల్లిపాయలు	24	గోంగూర	08
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	18	బఠాణీ	--
ఆనబకాయ (1)	15–20	క్యాప్సికమ్	80
పొట్లకాయ(1)	15–20	చిలకడదుంప	28